



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

శనివారం 28 జూన్ 2025 పేజీలు 05


### విద్యారంగాన్ని బలోపేతం
## చేసే దిశగా చర్యలు
### - జిల్లా కలెక్టర్ కుమార్ దీవక్



**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలలో అన్ని రకాల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని వేమనపల్లి మండల కేంద్రంలో గల ఆశ్రమ పాఠశాలను మండల తహశిల్దార్ సంధ్యారాణి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమారస్వామిలతో కలిసి సందర్శించి తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పదిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందిస్తున్న సౌకర్యాలు, ఆహారం వివరాలు తెలుసుకున్నారు. తహశిల్దార్, మండల పరిషత్ అభిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను సందర్శించి రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. వివిధ సమస్యలపై ప్రజలు అందించే దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, వివిధ రకాల ధృవపత్రాల కొరకు వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా నిబంధనల ప్రకారం పరిశీలించి జారీ చేయాలని తెలిపారు. మండల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని, ప్రజలకు నిరంతరంగా త్రాగునీటిని అందించాలని, పారిశుద్ధ్య పనులు పకడ్బంధీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ( మిగితా...2లో )

### అప్రజా పాలనతో ఉమ్మడి ఆదిలాబాద్ రాజకీయ
## ముఖచిత్రం మారుతుంది



- అభివృద్ధి చెందేందుకు ఇక్కడ అన్ని అవకాశాలున్నాయి..
- ఏదైనా పారదర్శకంగా చేయడమే మా ప్రభుత్వ సిద్ధాంతం
- బీఆర్ఎస్ పాలనలో విధ్వంసం....ఏక చత్రాధిపత్యం సాగింది
- కేంద్రం బీహార్, యూపీకి నిధులు ఇచ్చినట్లు మనకెందుకు ఇవ్వడం లేదు- ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి

వివరాలు 2లో

## మూలమలుపులు ప్రమాదాలకు పిలుపులు
### - అక్కడ పడితే ప్రాణాలను కోల్పోవాల్సిందే

**సిరికొండ సూర్య మేజర్ న్యూస్ :** సిరికొండ మండల కేంద్రంనుంచి ఇచ్చోడ వెళ్లే రోడ్డుకు సిరికొండ గ్రామ సమీపంలో ఉన్న మూలమలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. బోర్డులు లేకపోవడం ,రహదారి పక్కన చెట్టు ఉండటం వల్ల ఇక్కడ పడితే ప్రాణాలు



కోల్పోవాల్సిందే. ఇప్పటికే ఎంతో మందికి రోడ్డు ప్రమాదాలు జరిగాయ.ఒక సంవత్సరం క్రితం ఈ మూలములుపులో ఆటో బొల్తా పడితే అక్కడికక్కడే మృతిచెందారు. కొన్ని ద్విచక్ర వాహనదారులు ఢీ కొని పలువురికి గాయాలయ్యాయి. నిత్యం ఈ రహదారిలో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ మూలమలుపు వద్ద అధికారులు సూచిక బోర్డులను కూడా ఏర్పాటు చేయలేదు, ఎదురుగా వస్తున్న వాహనాలు దగ్గరకు వచ్చేంతవరకు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతూన్నాయని పలువురు వాహనదారులు చెబుతున్నారు. ఈ రోడ్డుకు విస్తరణ చేసే సమయంలో సరి చేస్తే బాగుంటుందని పలువురు కోరుతున్నారు. సంబంధింత అధికారులు స్పందించి మూలమలుపులు వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.




## ఇక
## మా వల్ల కాదు



2 లో

-పంచాయతీ నిర్వాహణ పట్ల చేతులెత్తేస్తున్న కార్యదర్శులు
-ఏడాదిగా పంచాయతీలకు పైసారాని వైనం
-కుంటుపడుతున్న అభివృద్ధి

### మాదకద్రవ్యాలకు ఎవరు బానిసలు కావద్దు - ఎస్సై గొల్లపల్లి అనూష



**జన్నారం, జూన్ 27, సూర్య మేజర్ న్యూస్ :** మాదకద్రవ్యాలకు ఎవరూ బానిసలు కావద్దని, మత్తు భవిష్యత్తును చిత్తు చేస్తుందని జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష అన్నారు. శుక్రవారం ఆమె సూర్య మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ నేటి యువత ముందుచూపు లేకుండా తాత్కాలిక సంతోషం కోసం మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని కోల్పోతున్నారని, సంతోషంగా ఉన్న కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని అన్నారు. తెలిసి తెలియని వయసులో మాయమాటలకు మోసపోయి మత్తుమందులకు అలవాటు పడుతున్నారని, అది కారు చిచ్చు లాంటిదని తెలియక అలవాటు పడుతున్నారని అన్నారు. మత్తు పదార్థాలకు బానిసలుగా మారి జీవితాన్ని చీకటి గదిలో ముగించవద్దని, యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలన్నారు. కష్టపడి చదివి ఎంతో మంది పోటీపడి చదివి ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు.

## దేశీదారు పట్టివేత

**వాంకిడి, సూర్య మేజర్ న్యూస్**

మహారాష్ట్ర నుంచి ఆర్టీసీ బస్సులో అక్రమంగా తరలిస్తున్న దేశీదారును శు క్రవారం పట్టుకున్నట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం..



విశ్వసనీయ సమాచారం మేరకు వాంకిడి బస్టాండ్లో ఏఎస్సై పోషెట్టి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించగా గడ్చిరోలి జిల్లా సిరోంచకు చెందిన మారగోని కృష్ణమూర్తి గౌడ్ అనే వ్యక్తి బస్సులో దేశీదారు తరలిస్తూ పట్టుబడ్డారు. అతని వద్ద నుంచి 250(90ఎమ్ఎల్) దేశీదారు మద్యం సీసాలను స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేశారు. పట్టుబడిన మద్యం విలువ సుమారు రూ 12.500 ఉంటుందని పేర్కొన్నారు.

### డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా
## రాష్ట్ర ప్రభుత్వం ముందుకు
### - రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు



**ఆదిలాబాద్ ప్రతినిధి సూర్య మేజర్ న్యూస్ :**

డ్రగ్స్ రహిత సమాజం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుంచి నిర్వహించిన 5కె రన్‌ను కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వెడ్మ బొజ్జు లతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ 5కె రన్‌లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.కాగ ఇందులో పలువురు పోలీస్ శాఖ తరుపున రన్ లో పాల్గొన్న మొదటి 10 మందికి సైకిల్ లను మంత్రి,ఎమ్మెల్యేలు,జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ యువత మత్తు ,మాదక ద్రవ్యాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు.యువత రాబోయే తరాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఇందులో పలువురు యువకులు,విద్యార్థులు,ప్రజలు,నాయకులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శనివారం 28 జూన్ 2025

# విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా చర్యలు - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి..**

అనంతరం బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్తో కలిసి నీల్వాయి గ్రామంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో 66 లక్షల రూపాయల సమగ్ర శిక్ష అంచనా నిధులతో అదనపు వసతి గృహ గదులు, మరమ్మత్తు పనులకు శంఖుస్థాపన చేసి నూతనంగా ఇంటర్మీడియట్ తరగతుల నిర్వహణను ప్రారంభించారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఉన్నత చదువులకు వెళ్ళే విద్యార్థులకు 18 సం.ల వయస్సు నిండుతుందని, తప్పనిసరిగా తమ వివరాలు నమోదు చేసుకొని ఓటు హక్కు పొందాలని, దేశ భవిష్యత్తును మార్చే అవకాశం రాజ్యాంగం ఓటు హక్కు ద్వారా మనకు కల్పించిందని, ఓటు సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు. బాలికా విద్య ద్వారా అభివృద్ధి జరుగుతుందని, యువతులు ఉన్నత చదువులు






అభ్యసించి. వ్యాపారం, ఉద్యోగ రంగాలలో రాణించడంతో కుటుంబం, సమాజాభివృద్ధి జరుగుతుందని, తద్వారా దేశాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం బాలికల విద్యకు మద్దతు నిస్తూ ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం 40 శాతం డైట్, 200 శాతం కాస్మొటిక్ ఛార్జీలను పెంచడం జరిగిందని, మండల స్థాయి మహిళా అధికారులు వసతిగృహాలు, పాఠశాలలను సందర్శిస్తారని, ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమకు తెలియజేయవచ్చని తెలిపారు. 2047 రైజింగ్ తెలంగాణలో ఇప్పుడున్న విద్యార్థులు ప్రయోజకులై ఉద్యోగంలో, వ్యారంలో ఎదిగి సమాజంలో ఉన్నత స్థాయిలో నిలుస్తారని, జిల్లాతో పాటు రాష్ట్రం అభివృద్ధిలో ముందంజలో ఉంటుందని ఆకాంక్షించారు. సదుపాయాలు, కుటుంబం, సమాజ సంబంధిత ఏ సమస్యలు ఉన్నా తెలియజేయవచ్చని పరిష్కరించేందుకు కృషి చేస్తామ తెలిపారు. 1 సంవత్సరం నుండి దాదాపు 150 కోట్ల రూపాయల నిధులతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ క్రింద అభివృద్ధి చేపట్టడం జరిగిందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో 2 కోట్ల 48 లక్షల రూపాయల రాష్ట్ర విద్యుత్ అభివృద్ధి నిధులతో నిర్మించిన 33/11 విద్యుత్ ఉప కేంద్రాన్ని బెల్లంపల్లి శాసనసభ్యులతో కలిసి ప్రారంభించారు. ఎలాంటి హెచ్చుతగ్గులు లేకుండా నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు విద్యుత్ ఉప కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఎస్.ఈ., సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం..జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు

**ఉట్నూర్,సూర్య మేజర్ న్యూస్ :** మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని ఎక్సైజ్ పర్యాటకశాఖ, జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని 13.70 కోట్లతో నిర్మించనున్న అప్గ్రేడింగ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్సీ దండే విట్టల్,జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటిడిఎ పిఓ కుష్బూ గుప్తాలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...ఏజెన్సీ ప్రాంతంలోనీ మారుమూల గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్యం అందాలనే లక్ష్యంతో ఉట్నూర్ లోని ప్రభుత్వ ఆసుపత్రిని అప్గ్రేడ్ చేయడం జరుగుతుందని అన్నారు.పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు.వైద్యులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి మెరుగైన వైద్యాన్ని అందించేందుకు కృషి చేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అనంతరం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ....గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్ర పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఇంచార్జి ఆదిలాబాద్ జిల్లా మంత్రిగా ఉన్నప్పుడు ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో టి-హబ్ ను ప్రారంభించామని తెలిపారు.నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మాజీ ఎంపీ సోయం బాపురావు, అధికారులు,వైద్య సిబ్బంది,మహిళలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయం సంతోషం-ఎమ్మెల్యే పవర్ రామరావ్ పటేల్

**భైంసా టౌన్,జూన్ 27,సూర్య మేజర్ న్యూస్:** పేద ప్రజలకు సంక్షేమ పథకాలు త్వరితగతిని అందించడమే నా ధ్యేయమని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. శుక్రవారం భైంసా పట్టణంలోని బృందావన్ గార్డెన్లో బైంసా పట్టణ మండలానికి చెందిన 159 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడుతూ గత ప్రభుత్వాల హాయంలో కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్,చెక్కులు రావాలంటే సంవత్సరాల తరబడి సమయం పట్టేదని ప్రస్తుతం18 నెలల కాలంలో ఐదు సార్లు చెక్కుల పంపిణీ చేశామన్నారు.సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు చెబుతూనే,ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం కింద లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు.ప్రతిపక్ష పార్టీగా అధికార పార్టీపై ఇచ్చిన హామీల పైననే అడుగుతున్నామని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ హాయంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడం జరిగిందన్నారు.ప్రపంచంలోనే నాలుగవ స్థానానికి మన దేశం ఎగబాకిందంటే అది మోదీ చలవేనన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. సమావేశంలో బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్, ఆత్మ చైర్మన్ వివేక్, పిఎసిఎస్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, బిజెపి పట్టణ మండల అధ్యక్షులు రావుల రాము, సిరం సుష్మ రెడ్డి ప్రతినిధులు మాజీ వైస్ ఎం పి పి. నర్సారెడ్డి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇక మా వల్ల కాదు

### -పంచాయతీ నిర్వాహణ పట్ల చేతులెత్తేస్తున్న కార్యదర్శులు - ఏడాదిగా పంచాయతీలకు పైసారాని వైనం-కుంటుపడుతున్న అభివృద్ధి

**తిర్యాని ,సూర్య మేజర్ న్యూస్**

నిధులు లేని పంచాయతీ నిర్వహణ బాధ్యతలు ఇక మా వల్ల కాదు బాబోయ్... అంటూ గ్రామపంచాయతీ కార్యదర్శులు చేతులెత్తేస్తున్నారు.

సర్పంచుల పదవీకాలం ముగిసిన దగ్గర నుండి ఇప్పటివరకు పంచాయతీలకు రావలసిన నిధులు రాకపోవడంతో పరిపాలన" అస్తవ్యస్తంగా తయారైంది. ఏడాదిన్నర కాలంగా నిధులు లేక పోయినా ఉన్నత అధికారుల ఆదేశాలనుసారం ప్రతి ఒక్క పిలుపును 100% చేపడుతూ కార్యదర్శులు ముందుకు సాగుతూ వెళ్లారు గడచిన ఏడాది కాలం నుండి ఎన్నో అప్పులు చేసి ట్రాక్టర్లకు డీజిల్ తాగు నీటి సరఫరా, వీధిలైట్లను అమర్చడంతోపాటు అనేక అవసరాలను తమ జీతాం నుండి వెల్లతీసుకుంటూ వస్తున్నామని కార్యదర్శులు వాపోతున్నారు.

ఇప్పటివరకు ఏదోవిధంగా గ్రామ పంచాయతీ లను నడిపించామని ఇక మా వల్ల కాదంటూ కార్యదర్శులు వారి ఉన్నతాధికారులకు నిర్మోహమాటంగానే చెప్పుకొస్తున్నారని సమాచారం

-జీతాల నుంచి పంచాయతీలకు ఖర్చుపెడితే కుటుంబాలుపోషించుకునేదెలా?

గ్రామపంచాయతీల్లో సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత ప్రత్యేకాధికారుల పాలన చేపట్టారు. సర్పంచుల పదవికాలం ముగిసిన దగ్గర నుండి పంచాయతీలకు అటు కేంద్రం నుంచి కానీ రాష్ట్రం నుండి కానీ నిధులు సక్రమంగా పడకపోవడంతో పంచాయతీలోని అత్యవసరాలకు గ్రామపంచాయతీ కార్యదర్శులు వారి జీతభత్యాలకు సంబంధించిన సొమ్మును ఖర్చు చేస్తూ వస్తున్నారు. ఒకటి రెండు నెలలు అయితే ఏదో ఒకలాగా భరిస్తారు గాని ఇలా ఏడాది పొడుగునా భరించాలంటే వాళ్ల కుటుంబాల పోషణ పరిస్థితి ఏంటనేదిఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఇంటి అద్దెలు, రేషన్, నిత్యావసరాలు, పిల్లలకు స్కూల్ ఫీజులు మరి ఇవన్నీ ఎలా సర్దుబాటు చేయాలన్న అంశంపై వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కార్యదర్శులకు వచ్చేదే అరకొర వేతనాలు. అందులో నుంచి పంచాయతీ ట్రాక్టర్లకు డీజీలు, తాగునీటి సరఫరాకు సంబంధించి మరమ్మతులు ఏమైనా ఉంటే వాటికి ఖర్చులు స్పేర్ పార్ట్స్ కావలసిన ఖర్చులు కార్యదర్శులు సొంతంగా పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఏడాదికాలంగా పంచాయతీ నిర్వహణ కోసంఅందిన కాడల్లా అప్పులు చేసిన కార్యదర్శులు ఆ అప్పులు తీర్చలేక పంచాయతీలో నిధులు లేక ఏం చేయాలో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. కార్యదర్శులందరూ మా వల్ల కాదు బాబోయ్ అంటూ ఉన్నత అధికారులు ముందు వారి గోడును వెళ్ళబోసుకుం టున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్యదర్శులు కష్టనష్టాలను వారు పడుతున్న ఇబ్బందులను గమనంలోకి తీసుకొని పంచాయతీలకు ఇవ్వాల్సిన నిధులను వెంటనే ఇవ్వాలని కార్యదర్శులు ముక్తకంఠంతో కోరుతున్నారు. నిధులు లేకుంటే ఇక అప్పులు చేసి తిప్పలవడి పనులు చేయలేమని నిర్మోహమాటంగానే తేల్చి చెబుతున్నట్లు సమాచారం.

## ప్రజా పాలనతో ఉమ్మడి ఆదిలాబాద్ రాజకీయ ముఖచిత్రం మారుతుంది

### - అభివృద్ధి చెందేందుకు ఇక్కడ అన్ని అవకాశాలున్నాయి - ఏదైనా పారదర్శకంగా చేయడమే మా ప్రభుత్వ సిద్ధాంతం - బీఆర్ఎస్ పాలనలో విధ్వంసం....ఏక చత్రాధిపత్యం సాగింది - కేంద్రం బీహార్, యూపీకి నిధులు ఇచ్చినట్లు మనకెందుకు ఇవ్వడం లేదు - ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి

**ఆదిలాబాద్ ప్రతినిధి సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలో కొనసాగుతున్న పాలనతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ముఖచిత్రమారుతోందని ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.అదేవిధంగా గతంలో 22మంది సీఎంలు పాలించిన సమయంలో రాష్ట్ర అప్పు రూ. 75వేల




కోట్లు ఉంటే..గడిచిన ఈ పదేళ్ల కాలంలో అప్పు ఏకంగా రూ. 8లక్షల కోట్లకు చేరిందని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలోని ప్రజాసేవ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో నష్టపోయిందని పేర్కొన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కంటే అధికంగా విధ్వంసం జరిగిందని,మంత్రులకు కూడా ప్రగతి భవన్ గేట్లు తెరుచుకునేవి కావన్నారు.. అక్కడి వరకు వెళ్లి తిరిగి వచ్చే పరిస్థితి ఉండేదనితెలిపారు.గత ప్రభుత్వానిది కేవలం గ్లోబెల్ ప్రచారం మాత్రమేనని కొట్టి పారెశారు. బీజేపీ ప్రభుత్వం దేశంలో బీహార్, ఉత్తర్ ప్రదేశ్ కు నిధులు కేటాయించినట్లు తెలంగాణ కు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇక్కడ ఆ పార్టీకి ఉన్న ఎనిమిది మంది ఎంపీ లు, మరో ఎనిమిది మంది ఎమ్మెల్యే లు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం పై మాట్లాడే నైతిక హక్కు బీజేపీ నాయకులకు లేదని హితవుపలికారు. గతంలో రైతులు నష్టపోతే కనీసం పరిహారం కూడా ఇవ్వలేదని, తమ ప్రభుత్వం ఎకరానికి రూ. 10వేల చొప్పున అందజేస్తోందని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందులకు గురిచేస్తున్నా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి నెల రూ. 600కోట్ల పై చిలుకు ఈఏంఐ లు చెల్లిస్తు.. ఇందిరమ్మ ఇళ్ళు, రైతుభరోసా, సన్న బియ్యం తదితర పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వం పారదర్శక పాలన అందిస్తోందని,అవినీతి కి ఆస్కారం లేకుండా పాలన సాగిస్తున్నామని చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదు లను వెనువెంటనే పరిష్కరించాలని..ఆ దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అనేక పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని,ఇక్కడ పర్యాటకంగానూ అభివృద్ధి చేస్తామని హామీనిచ్చారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నాది కూడా ఉండొచ్చుని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ సమావేశం లో ఎమ్మెల్సీ దండే విఠల్, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి, కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి,శ్యామ్ నాయక్,దిగంబర్ రావు పాటిల్, గోక గణేష్ రెడ్డి, లోక ప్రవీణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మానవ అక్రమ రవాణా కేసులో పది మందికి రిమాండ్

**- అసాంఘిక కార్యకలాపాల నిర్వహించే వారిపై కఠిన చర్యలు తప్పవు : ఏ.ఎస్పీ చిత్తరంజన్.**

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

కొమరం భీమ్ జిల్లా ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల మానవ అక్రమ రవాణా కేసులో 10 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయగా గత 10 రోజుల క్రితం ఎనిమిది మందిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగింది. మిగిలిన ఇద్దరినీ అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు ఆసిఫాబాద్ ఏ.ఎస్పీ చిత్తరంజన్ ప్రాతికేయుల సమావేశంలో తెలిపారు. ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాదిగొంది గ్రామం, ఆసిఫాబాద్ మండలానికి చెందిన యువతి మిస్సింగ్గా ఉన్నట్లు రెండు వారాల క్రితం వచ్చిన పిటిషన్పై ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ లో ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న క్రమంలో మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తులకు అమ్మేసినట్లు



తెలిసింది. వారు ఆమెను బలవంతంగా తప్పుదారిలో నెట్టినట్లు ఆమె తెలిపింది. ఈ నేపథ్యంలో, మరో బాధిత యువతి ముందుకొచ్చి, తనను కూడా మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వేరే వ్యక్తులకు అమ్మేశారని, అదే విధంగా మోసపోయానని తెలియజేసింది. ఈ రెండు ఘటనలపై వేర్వేరు ఎఫ్ఐఆర్లు నమోదు చేసి, మొత్తం 10 మంది నిందితులు ఈ కేసుల్లో ఉన్నట్లు గుర్తించగా, వారిలో 8 మందిని గత వారం క్రితం అరెస్ట్ చేసి రిమాండ్కు పంపించడం జరిగింది. మిగిలిన ఇద్దరు నిందితుల కోసం దర్యాప్తు చేయగా నిన్న ఆసిఫాబాద్ బస్ స్టాండ్ ఏరియా లో పట్టుకుని పోలీస్ స్టేషన్ కి తరలించి అరెస్ట్ చేయడం జరిగినది . వారి పేర్లు ఏ-7 బషీర్ రమేష్ గౌడ్ ఏ రమేష్ చంద్ర బషీర్, తం,, మంగిలాల్, నివాసం: డాబ్ల గ్రామం, మధ్య ప్రదేశ్ స్టేట్ మరియు ఏ-9 జగదీష్ సోనీ , తం,, ఓం ప్రకాష్ , నివాసం : జావూర గ్రామం, మధ్య ప్రదేశ్ స్టేట్ కి చెందిన వారు . నిందితుల నుండి 8 మొబైల్ ఫోన్స్, 50 వేల రూపాయలు నగధు మరియు ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకోవడం జరిగినది. ఈ ఘటనలు ఒంటరి మహిళలు, పెళ్లి కానీ వారు, భర్త చనిపోయిన వారు, ఇలాంటి మహిళల పై జరుగుతున్న మానవ అక్రమ రవాణా, అక్రమ చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏ.ఎస్పీ తెలిపారు.

## నాలుగున్నర దశాబ్దాల సింగరేణి సూపర్వైజర్ సేవలు నేటితో ముగిసింది

**రామకృష్ణాపూర్, జూన్ 27, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ సింగరేణి సూపర్ బజార్ కార్మికులకు నాలుగున్నర దశాబ్దాల కాలంగా అందించిన సేవలు నేటితో కనుమరుగైంది. ఉన్న సామాను ముల్లె మూట కట్టి సర్దుకు పోయారు



సూపర్ బజార్ నిర్వాహకులు. రామకృష్ణాపూర్ ఉన్న బొగ్గు గనులు, ఉపరితల గని మూతపడటంతో కార్మికుల సంఖ్య తగ్గిన కారణంగానే సూపర్ బజార్ మూతపడినట్లు తెలుస్తోంది. ఉన్న కార్మికులు మంచిర్యాలలో ఉన్న మార్ట్ లను ఆశ్రయిస్తున్నారని, ఉన్న కొద్ది మందిలో కార్మికులు విధులకు హాజరు కాని కార్మికులే కిరాణా సామాను విక్రయిస్తే బిల్లులు పెండింగ్ లో ఉండటంతో ఉన్నటువంటి సిబ్బందికి జీతాలు ఇవ్వని పరిస్థితి నెలకొంటుందని నిర్వాహకులు ఆవేదన చెందుతున్నారు. ఈ ప్రాంతంలోని సూపర్ బజార్ ను మందమర్రిలో విలీనం చేయడం జరుతుందని కార్మికులు సహకరించాలని కోరారు.

## ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం కు సన్మానం

**మంచిర్యాల టౌన్,జూన్ 27,సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ ఉద్యమకారుడు,ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం కు సన్మానం చేసిన ఆర్ డి ఓ సిబ్బంది. శుక్రవారం మంచిర్యాల జిల్లా




రెవిన్యూ డివిజనల్ ఆఫీసుకు విచ్చేసిన ప్రొఫెసర్ కోదండరాంను రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ జి శ్రీనివాసరావు,టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మర్యాదపూర్వకంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు గడియారం శ్రీహరి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంతో ఉద్యోగ ఉపాధ్యాయుల కు సంబంధించిన సమస్యలపై చెర్చించారు. ఉద్యోగుల సమస్య ల పై ఎం ఎల్ సి సానుకూలంగా స్పందిస్తూ,ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై ముఖ్యమంత్రి తో చెర్చించి,పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శివాజీ,ఆర్డిఓ ఆఫీస్ పరిపాలన అధికారి బి.రామచందర్ రావు, కార్యాలయ సిబ్బంది పద్మశ్రీ,అరుణ,లక్ష్మి ,రవి కిషోర్,జనార్ధన్,సతీష్,మహేందర్,సదయ్య, స్వప్న రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ కమిషనర్ గా సంపత్ కుమార్

**లక్షెట్టిపేట, జూన్ 27, సూర్య మేజర్ న్యూస్:**

లక్షెట్టిపేట నూతన మున్సిపల్ కమిషనర్ గా కె. సంపత్ కుమార్ బాధ్యతలు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలోని ఆయన చాంబర్ లో బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ గా పని చేసిన మారుతి ప్రసాద్ బదిలీ కాగా ఆయన స్థానంలో సంపత్ కుమార్ ఇక్కడికి



వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరి సహకారంతో లక్షెట్టిపేట మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీ గా తీర్చిదిద్దుతానన్నారు. ప్రజలు, వ్యాపారులు కూడా సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అనంతరం మున్సిపల్ అధికారులు, ఉద్యోగులు నూతన కమిషనర్ సంపత్ కుమార్ కి శాలువాతో సన్మానించి పూల మొక్క అందించి స్వాగతం పలికారు.

## కేంద్ర రాష్ట్ర ,ప్రభుత్వాలు మత రాజకీయాలు చేస్తున్నాయి: సిర్ర దేవేందర్.

**గుడిహత్నూర్, జూన్ 27 మేజర్ సూర్య న్యూస్:**

కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను పట్టించుకోకుండా కుల మత రాజకీయాలు చేస్తున్నాయని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని మన్నూర్ గ్రామంలో సిపిఐ మండల అధ్యక్షుడు ఉస్మాన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సిపిఐ నాలుగో మహాసభకు సిర్ర దేవేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజాప్రతినిధులను చూస్తుంటే వారు జిల్లను ఎక్కడ అభివృద్ధి చేసేటట్లు కనిపించడం లేదన్నారు. వచ్చే సంవత్సరంలోగా మూతపడ్డ సీసీఐను ప్రారంభించి జిల్లాలో టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేయాలన్నారు. రైతులు పండించిన పంటలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు. అనంతరం సిపిఐ పార్టీ మండల నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. కార్యదర్శిగా ఎస్కే ఉస్మాన్, సహాయ కార్యదర్శిగా ఎస్ నరేష్, మరియు తొమ్మిది మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

## యువత మత్తు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**అదిలాబాద్ ప్రతినిధి సూర్య మేజర్ న్యూస్ :**

నేటి యువత మత్తు,మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలనీ,అప్పుడు భవిషత్ భద్రంగా ఉంటుందని,జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలి అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ ఆదిలాబాద్ ప్రిన్సిపాల్ డాక్టర్ సంగీత అన్నారు. ప్రభుత్వ డిగ్రీ సైన్స్ కళాశాలలో శుక్రవారం మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంగీత మేడం మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు దుర అలవాట్ల బారిన పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని,యువత మత్తులో చిత్తు అవకూడదని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదకద్రవ్యాల కోఆర్డినేటర్ డాక్టర్ రమేష్ , ఎన్ఎస్ఎస్ మరియు ఎన్సిసి ప్రోగ్రాం ఆఫీసర్లు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

## బీంపూర్ మండలం లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**- సవారి బంగ్లా షెడ్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్.**

**నేరడిగొండ జూన్ 27 సూర్య మేజర్ న్యూస్ :**

భీంపూర్ మండలంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరై ఆయా మండలాలకు చెందిన 32 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు . ఒక్కొక్కరికి100 1,16చొప్పున 32 03712 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మితో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ విధంగా తులం బంగారం కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సవాల్ రా బంగ్లా వద్ద షెడ్డు నిర్మాణానికి భూమి పూజచేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

## ఎన్నికలు కోసం నాయకుల హడావుడి

**- గడువు 3నెలలె....నని తెలువటంతో**

**భీమిని,సూర్య మేజర్ న్యూస్:**

స్థానిక సంస్థ ల ఎన్నికలు రానున్న మూడునెలల్లో నిర్వహిస్తారనే స్పష్టత రావటం తో మండల నాయకుల్లో హడావిడి మొదలై నది, గ్రామపంచాయతీ ఎన్నికలు సెప్టెంబరు 30లోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశించడంతో ప్ర భుత్వం కు నిర్వహణ అనివార్యత ఏర్పడింది. దీంతో ఇంతకాలం పల్లెల్లో పోటీకి తహతహలాడుతున్న నేతలు సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే స్థానిక ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుండగా, పంచాయతీలతోపాటేపరిషత్ ఎన్నికలూ నిర్వహించే యోచనలో ఉన్నట్లు సమాచారం,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీసీలకు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామ ని హామీ ఇవ్వడంతో, దాన్ని అమలు చేశాకే ఎన్నికలకు వెళ్లాలనే డిమాండ్లువెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లను ఎలా ఖరారు చే యాలనే అంశంపై ప్రభుత్వం కసరత్తు చేస్తు న్నట్లు సమాచారం, ఇప్పటి వరకు ఎన్నికలు వాయిదా పడుతూ వచ్చాయి. తాజాగా, హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో పంచాయతీలకు తప్పనిసరిగా సెప్టెంబరు నెలాఖరులోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. మం డల, జిల్లా పరిషత్లకు సైతం వీటితో పాటే ఎన్నికలు నిర్వహిస్తారని రాజకీయ, అధికారవర్గాలు పేర్కొంటున్నా యి. ఈ ఎన్నికలకు సంబంధించి ఇప్పటికేఅధికారయంత్రాంగం ప్రాథమిక ఏర్పాట్లన్నింటినీ



పూర్తిచేసి నట్లు సమాచాసరం . దీంతో ప్రభుత్వం ఎప్పుడుఎన్ని కలకు గ్రీన్ సిగ్నల్ ఇ చ్చినా అప్పుడు షెడ్యూల్ జారీచేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్న ట్లు వార్తలు వినపడుతున్నాయి,ఇది ఇలా ఉంటే గ్రామపంచాయతీల పాలకవర్గాల గడువు 2024, జనవరి 30తో, పరిషత్ల పాలకవర్గాల గడువు 2024, జూన్ 5న ముగిశాయి. అప్పటి నుంచి స్థానిక సంస్థల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. . మొత్తంగా స్థానిక సంస్థలకు పాలకవర్గాలు లేకపోవడం, ప్రత్యేకాధికారుల పాలన నేపథ్యంలో స్థానిక సంస్థల్లో పాలన అస్తవ్యస్తంగా మా రింది అనే అభిప్రాయాలు ఉన్నాయి, పంచాయతీలకు రావల్సిన కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సంఘాల నిధులకు బ్రేక్పడడంతో పంచాయతీల నిర్వహణ గాడితప్పిందనె ఆరూపణలు లేక పో లే దు కొన్ని పనులకు సంబంధించిన నిర్వహణ పంచాయతీ కార్యదర్శులకు తలకుమించిన భారమైంద నే ఆరూపణలు ఉన్నాయి .ఎన్నికలకు గడువు తె లటం తో ఇప్పుడు అందరి దృష్టి ఎన్నికల పై పడింది.

## మండల సమాఖ్య ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం

**భీమిని, జూన్27, సూర్య మేజర్ న్యూస్:**
భారత మాత భీమిని మండల సమాఖ్య సమాఖ్య అధ్యక్షురాలు



కారెంగ కళావతి ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ సంఘము యొక్క నూతన పదాధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వారు ప్రకటనలో తెలిపారు, ఇట్టి శిక్షణ కార్యక్రమంకు హైదరాబాద్ నిండి షార్ప్ పిఎం, ఐబిటి రవీందర్ హాజరై మాట్లాడారు.

### అక్రమ మద్యం వల్ల మా సంసారాలు నాశనం అవుతున్నాయి

## ఎక్సైజ్ కార్యాలయం ముందు మహిళల ధర్నా

**కాగజ్‌నగర్ ,జూన్ 27, సూర్య మేజర్ న్యూస్**
కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట కాగజ్‌నగర్ మండలం చింతగూడ, కోయవాగు గ్రామాల కుచెందిన మహిళలు ధర్నా గ్రామంలో ఎక్కడపడితే అక్కడ బెల్ట్ షాపులు



నిర్వహిస్తున్నార ని తమ పిల్లలు, భర్తలు బెల్ట్ షాపులలో కల్తీ మద్యం, గుడుంబా తాగి వచ్చి ఆ మద్యం మత్తులో రక్త సంబంధాలు మరచి అయ్యా, అవ్వ, భార్య,చెల్లె అక్క, చెల్లె,అన్నా,తమ్ముడు, కొడుకు, బిడ్డ,అనే వావి వరసలు మరిచి ఆ మద్యం మత్తులో మమ్మల్ని వేధిస్తూ మా ఇంటి మగవాళ్లు మమ్మల్ని తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నారు అని మహిళలు ఆగ్రహం వెలిబుచ్చారు. గ్రామంలో ఒక్క బెల్ట్ షాపు కూడా ఉండకుండా చూడాలని కాగజ్నగర్ ఎక్సైజ్ సీఐ రవి కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ మీ గ్రామాలలో మీ ప్రాంతాలలోఅక్రమంగా మద్యం విక్రయించే వారి వివరాలు మాకు చెపితే కంప్లైంట్ ఇస్తే మేము తప్పకుండా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రమంతా బెల్ట్ షాపులు యదేచ్చగా నడుస్తున్నాయని ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చున్నాయని అందుకే అంతే కానీ ప్రభుత్వానికి (మాకు)ఆదాయం వచ్చే బెల్ట్ షాపుల జోలికి పోమని ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే గుడుంబా, దేశిదారు, గంజాయి విక్రయించే వారిపై మీరు ఫిర్యాదు చేస్తే మేము చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ రవికుమార్ స్పష్టం చేశారు.

## లయన్స్ క్లబ్ డైమండ్ కొత్త అధ్యక్షుడిగా మోహన్ రావు పటేల్ ఏకగ్రీవంగా ఎన్నిక

**భైంసా టౌన్,జూన్ 27,సూర్య మేజర్ న్యూస్**
లయన్స్ క్లబ్ డైమండ్ 320డి భైంసా శాఖకు కొత్త అధ్యక్షుడిగా కథం మోహన్ రావు పటేల్ గారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సేవాధర్మాన్ని శ్రద్ధగా నిలబెట్టుకునే ఈ క్లబ్ గత కొన్ని సంవత్సరాలుగా భైంసా పట్టణంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.గతంలో ఈ క్లబ్ ఆధ్వర్యంలో బాడీ ఫ్రీజర్ ఏర్పాటు, ఏపీ నగర్ హై స్కూల్ కు టెలివిజన్ డొనేషన్, మాటేగామ్ స్కూల్ లో స్టడీ మెటీరియల్ పంపిణీ, చిచ్రి స్కూల్ కు టీవీ అందజేయడం వంటి విలువైన సేవలు నిర్వహించారు. అంతేకాకుండా, ప్రభుత్వ పాఠశాలల్లో హెల్త్ మరియు మెడికల్ క్యాంపులు, యువతలో చైతన్యం కోసం అవగాహన కార్యక్రమాలు కూడా సమర్థవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంలో సెక్రటరీగా శేషరావు పటేల్, ట్రెజరర్‌గా డా. ముత్యాము రెడ్డి తదితర సభ్యులు కీలక పాత్ర పోషించారు.ఈ సందర్భంగా ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకార్ లక్ష్మణ్ గారికి, అలాగే అనిల్ దుగ్గే గారికి లయన్స్ క్లబ్ తరపున ఆత్మీయ సత్కారం చేసి, జ్ఞాపికలు (మెమెంటోలు) అందజేశారు.భవిష్యత్‌లో మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు మేము సిద్ధంగా ఉన్నామని, సమాజానికి ఉపయుక్తమైన సేవల ద్వారా క్లబ్ పేరు నిలబెట్టేందుకు కృషి చేస్తామని నూతన అధ్యక్షుడు మోహన్ రావు పటేల్ గారు తెలిపారు.

## ప్రాణాలు అర్పించి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను అమలు చేయాలి

**- రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు ఎం రాయమల్లు, కార్యదర్శి ఎం పోచమల్లు**

**శ్రీరాంపూర్ జూన్ 27 సూర్య మేజర్ న్యూస్:**
హిందుత్వ బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక-కర్షక-రైతు-ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జులై 9న దేశవ్యాప్తంగా జరగబోయే సమ్మెలో సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలి. శ్రీరాంపూర్ లో ఏఐఎఫ్టియు ముఖ్యుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఏఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు ఎం. రాయమల్లు కార్యదర్శి, ఎం. పోచమల్లు హాజరై మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా బొగ్గు గనులను అమ్మకానికి పెట్టిందని బొగ్గు పరిశ్రమను సజీవంగా సమాధి చేస్తుందని సింగరేణిలో కొత్తబావులకు అనుమతించకుండా కట్టడి చేస్తున్నదని, బొగ్గుకు రేటును పెంచుకోకుండా అడ్డుపడుతుందని విదేశీ నుండి కార్పొరేట్ సంస్థల బొగ్గును అధిక ధరకు కొనుగోలు చేస్తున్నదని లాభాలలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని అమ్మి వేస్తూ అంబానీ, ఆదాని లాంటి మోదీ మిత్రులకు దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలు. అడివిలో ఉన్న అపార ఖనిజ సంపాదను అప్పగించేందుకు ప్రయత్నిస్తుదని ఇందులో భాగంగానే 29 కార్మిక చట్టాలను



రద్దుచేసి నాలుగు లేబర్ కొడ్ లను తీసుకు వస్తుందని బొగ్గు పరిశ్రమరక్షణకోసం సింగరేణిబొగ్గు గనులను కాపాడుకునేందుకు జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె పరిశ్రమల రక్షణకోసం, ఉద్యోగ భద్రతకోసం, అసంఘటిత కార్మికులకు నెలకు 26వేల రూపాయల వేతనం చెల్లించాలని, లేదా పర్మనెంట్ చేయాలని సుప్రీంకోర్టు తీర్పుప్రకారం సమాన పనికి సమానవేతనాలు చెల్లించాలని 18.86 నుండి కార్మిక వర్గం అనేక ఉద్యమాలు నిర్మించి తమ ప్రాణాలను అర్పించి సాధించుకున్నా 44 కార్మిక చట్టాలను. అమలు చేయాలని కార్మికులకు సొంతింటి కల సాకారం చేయాలని కార్మికులకు ఇన్కమ్ టాక్స్.రద్దు చేయాలని విజిలెన్స్ లో ఉన్న మారు పేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని 24.25 సంవత్సరపు. లాభాల వాటా 40 శాతం వెంటనే కార్మికులకు ఇవ్వాలని ఏసిపి లను. రద్దుచేసి. బొగ్గు బావులను నిర్మించాలని ఏఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తూ జులై 9న జరగబోయే సార్వత్రిక సమ్మెను. సింగరేణి కార్మికులు. ప్రభుత్వ రంగ పరిశ్రమ కార్మికులు. వ్యాపారస్తులు. పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టియు నాయకులు జి. అంజయ్య, టి. రత్నకుమార్, జి. రాములు, ఆర్. రాజ్ కుమార్, ఎం రామస్వామి, బి. యాకయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

### వార్షిక రుణ లక్ష్యాల సాధనకు

## సమన్వయంతో కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లా వార్షిక రుణ లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేలా బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎ.జి.ఎం. యశ్వంత్ సాయి, నాబార్డ్ డి.డి.ఎం. వీరభద్రులు, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ ప్రభుదాస్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ రాధాకృష్ణన్ లతో కలిసి వివిధ బ్యాంకుల అధికారులతో రుణ లక్ష్యసాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరంలో మార్చి-2025 వరకు పంట రుణం క్రింద 1 వేయి 543 కోట్లు రూపాయలు,వ్యవసాయ రంగానికి 2.వేల 482 కోట్లు ,సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 581 కోట్లు ,గృహ నిర్మాణ రుణాల లక్ష్యం 378 కోట్ల , విద్యా రుణాలు 26 కోట్లు o ప్రాధాన్యత రంగాల క్రింద 3 వేల 183 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ముద్ర రుణాల క్రింద 26 వేల 67 మందికి 270 కోట్లు,6 వేల 306 స్వయం సహాయక సంఘాలకు గాను 700 కోట్లు,వ్యవసాయ దీర్ఘకాలిక రుణాలు 445 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 75 ప్రాజెక్టుల లక్ష్యలకు గాను 49 ప్రాజెక్టులకు రాయితీ రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి జనధన్ పథకం క్రింద 3లక్షల7 వేల 600 మందికి ఖాతాలు, తెరువడం జరిగిందని, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం క్రింద 1 లక్షా 18 వేల 445 మందికి, ప్రధానమంత్రి సురక్షా భీమా యోజనలో 2 లక్షల 96 వేల 996 మందికి, అటల్ పెన్షన్ యోజన పథకం క్రింద 36 వేల 45 మందికి లబ్ధి చేకూరిందని తెలిపారు. మంచిర్యాల జిల్లాకు చెందిన 181 మందికి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థల ద్వారా శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. కిసాన్ క్రెడిట్ కార్డు క్రింద చేపల పెంపకం కొరకు 22 మంది లబ్ధిదారులకు 15 లక్షల రూపాయలు , పశు సంవర్ధక శాఖ ద్వారా మేకల, గొర్రెల, గేదెల పోషణ నిమిత్తం 3 వేల 337 మంది లబ్ధిదారులకు 35 కోట్లు, పంట రుణాలకు 2 వేల 422 కోట్లు, దీర్ఘకాలిక రుణాలకు 765 కోట్లు, వ్యవసాయ అనుబంధ రుణాలు 157 కోట్లు, ఇన్ఫ్రాస్ట్రక్చర్ కొరకు 249 కోట్లు మొత్తం వ్యవసాయ రంగానికి 4 వేల 203 కోట్ల రూపాయలు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ,చిన్న,మధ్య తరహా రంగాలకు 1 వేయి 105 కోట్లు, విద్యా రుణాలు 135 కోట్లు, గృహ నిర్మాణ రుణాలు 269 కోట్లు మొత్తం ప్రాధాన్యత రంగాలకు గాను 5 వేల 817 కోట్ల రూపాయలు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని తెలిపారు. ప్రాధాన్యేతర రంగాలకు 1 వేయి 940 కోట్ల రూపాయల రుణ లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ఆధారంగా అభివృద్ధి చెందే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రాధాన్యత రంగాలలో రుణాల కొరకు వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు తెలిసే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. చిరు వ్యాపారాలు, విద్య, గృహ రుణాలను వినియోగించుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపన, అభివృద్ధిపై ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ప్రజలకు వివరించాలని తెలిపారు. రైతులు, వ్యాపారస్తులు, ఎస్.సి., ఎస్.టి. కార్పొరేషన్లతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పథకాల కోసం అభ్యర్థులు చేసుకున్న దరఖాస్తులను త్వరగా పరిశీలించి పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. వ్యవసాయ సాగుకు సంబంధించి రుణాలు పొందిన రైతులు సకాలంలో తిరిగి చెల్లించి అవసరమైన నూతన రుణాలు పొందేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రుణ ప్రణాళిక లక్ష్యాలను సాధించే విధంగా బ్యాంక్ అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, బ్యాంకుల మేనేజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బోథ్ లో ఉచిత ఆర్మీ అగ్ని వీర్ పరీక్ష

**నేరడిగొండ జూన్ 27 సూర్య మేజర్ న్యూస్:**
ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్ లో ఉచిత ఆర్మీ అగ్నివీర్ పరీక్ష నిర్వహించబడుతుందని మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ, సోల్జర్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ యొక్క పరీక్ష జూన్ 29 ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఏ జిల్లా వారైనా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. పరీక్ష రాయదలచిన వారు ఈ నెంబర్లకు రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. శివ-8374193564, సాయి వంశీ -6302385784, మాసం అనిల్ -9533650208, కృష్ణ చౌవాన్ -9492622956, ఈ నంబర్లకు మెసేజ్ చేసి మీ యొక్క పూర్తి పేరు గ్రామము మండలం జిల్లా. మీ పేరు మీద నమోదు చేసుకోగలరని తెలియజేశారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

**సారంగాపూర్, జూన్ 28, సూర్య మేజర్ న్యూస్**
ఇటీవల అనారోగ్యంతో మరణించిన మండలంలోని మలక్ చించోలి గ్రామానికి చెందిన దాసరి పోసవ్వ కుటుంబాన్ని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, శుక్రవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యాన్ని అందించారు.ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ పత్తి రెడ్డి రాజేశ్వర్, మాజీ ఎంపీపీ మైపాల్ రెడ్డి తదితర నాయకులు ఉన్నారు.

### అనారోగ్యంతో బాధపడుతున్న అలివే రాజేష్ ను

## పరామర్శించిన మహేందర్ జాదవ్

**నేరడిగొండ జూన్ 27 సూర్య మేజర్ న్యూస్ :**
మండలానికి చెందిన అలివే రాజేష్ అనే యువకుడు అనారోగ్యంతో నిర్మల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని లైవ్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్, అల్వే రాజేష్ ను పరామర్శించారు. వారి కుటుంబానికి భయపడాల్సిన అవసరం లేదని మనోధైర్యాన్నిఇచ్చారు. పరామర్శించిన వారిలో వీర వెంబడి కురుమే మోహనకృష్ణ తదితరులు ఉన్నారు.

### నాలుగున్నర దశాబ్దాల సింగరేణి

## సూపర్వైజర్ సేవలు నేటితో ముగిసింది

**రామకృష్ణాపూర్, జూన్ 27, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ సింగరేణి సూపర్ బజార్ కార్మికులకు నాలుగున్నర దశాబ్దాల కాలంగా అందించిన సేవలు నేటితో



కనుమరుగైంది. ఉన్న సామాను ముల్లె మూట కట్టి సర్దుకు పోయారు సూపర్ బజార్ నిర్వాహకులు. రామకృష్ణాపూర్ ఉన్న బొగ్గు గనులు, ఉపరితల గని మూతపడటంతో కార్మికుల సంఖ్య తగ్గిన కారణంగానే సూపర్ బజార్ మూతపడినట్లు తెలుస్తోంది. ఉన్న కార్మికులు మంచిర్యాలలో ఉన్న మార్ట్ లను ఆశ్రయిస్తున్నారని, ఉన్న కొద్ది మందిలో కార్మికులు విధులకు హాజరు కాని కార్మికులే కిరాణా సామాను విక్రయిస్తే బిల్లులు పెండింగ్ లో ఉండటంతో ఉన్నటువంటి సిబ్బందికి జీతాలు ఇవ్వని పరిస్థితి నెలకొంటుందని నిర్వాహకులు ఆవేదన చెందుతున్నారు. ఈ ప్రాంతంలోని సూపర్ బజార్ ను మందమర్రిలో విలీనం చేయడం జరుతుందని కార్మికులు సహకరించాలని కోరారు.

### లోకేశ్వరం మండల నేషనల్ హ్యూమన్ రైట్స్

## కమిటీ చైర్మన్ గా బాపురావు నియామకం

**లోకేశ్వరం,జూన్ 27,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలంలోని కాండ్లీ గ్రామానికి చెందిన ఈశ్వర్



బాపూరావు నేషనల్ హ్యూమన్ రైట్స్ లోకేశ్వరం చైర్మన్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా వీరిని మొహమ్మద్ యాసీన్ నేషనల్ చైర్మన్, మడ్డిపడిగా శ్రీనివాస్ రెడ్డి స్టేట్ చైర్మన్‌లు ఈశ్వర్, బాపురావుకు నియామక పత్రం అందించి అభినందనలు తెలియజేశారు. అలాగే వైస్‌చైర్మన్‌గా మోడం అమ్మవ్వను ఎన్నుకోవడం జరిగిందని తెలియజేశారు.

### బాధితునికి చేదోడు వాదోడుగా

## ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్

**మందమర్రి, జూన్ 27, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో రోడ్డు ప్రమాదానికి గురైన ఫోటో, వీడియో గ్రాఫర్ మామిడాల మధుకర్ ను తోటి పట్టణ ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు అతనికి చేదోడు వాదోడుగా నిలిచారు రోడ్డు ప్రమాదానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మధుకర్ కు శుక్రవారం అసోసియేషన్ సభ్యులు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించి బాధితునికి



అండగా నిలిచారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు బాధితుడిని పరామర్శించి ప్రమాద వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ మధుకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు వడ్లకొండ కనకయ్య గౌడ్, పట్టణ అధ్యక్షులు పసుల వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్, కోశాధికారి బద్రి సతీష్, గౌరవ సలహాదారులు నక్క తిరుపతి, జాడి ముకుందం, వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మణిరాజ్, ఉపాధ్య క్షులు లక్కిరెడ్డి అనిధర్ రెడ్డి, ఆర్ సుజిత్, నక్క పవన్, ప్రచార కార్యదర్శి కందుకూరి శ్రీకాంత్, మాజీ ఉపాధ్యక్షులు విక్టరీ అశోక్, బాసం అంజి, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

### బదిలీపై వెళ్తున్న హెబ్రోన్ చర్చ్ ఏసుదాసు పాస్టర్ ని సన్మానించిన

## బిలాల్ మస్జీద్ ముస్లిం సోదరులు



**రామకృష్ణాపూర్, సూర్య మేజర్ న్యూస్:** రామకృష్ణాపూర్ పట్టణంలోని రామ్ నగర్ లో గత 3 సంవత్సరాలుగా హెబ్రోన్ చర్చి ఫాదర్ గా సేవలు అందించి బదిలీ పై జహీరాబాద్ వెళ్తున్న బ్రదర్.యేసు దాస్ పాస్టర్ సిస్టర్. మేరీ నీ బిలాల్ మస్జీద్ ముస్లిం కమిటీ సభ్యులు హెబ్రోన్ చర్చి నందు జ్ఞాపికను అందచేసి శాలువాతో సన్మానించడం జరిగింది. యేసుదాస్ ఫాస్టర్ తను ఎక్కడ కలిసిన ప్రేమతో పలుకరించి స్నేహాభావంతో ఉండేవాడని తనూ బదిలీ పై వెళ్లడం చాల బాధాకరం అని సంఘం యొక్క ఆదేశానుసారం బదిలీ తప్పదని తను ఇక్కడ పని చేసినంత కాలం సంఘం యొక్క అభివృద్ధికి సంఘ సభ్యులతో ఇరుగుపొరుగు,వారితో కలిసి మెలిసి స్నేహపూర్వకంగా ఉండేవారని బిలాల్ మస్జీద్ ముస్లిం సోదరులు గుర్తు చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా చర్చ్ పాస్టర్ ఇంతకాలం నాకు సహాయ సహకారాలు అందించి నా కుటుంబానికి తోడుగా ఉన్నటువంటి ప్రతి ఒక్కరికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని. బిలాల్ మస్జీద్ ముస్లిం సోదరులు నాపైన, మా కుటుంబ సభ్యులు సంఘం పైన చూపించిన ప్రేమ ఎప్పటికి మరువలేనిదని నేను బదిలీపై వెళ్తున్న సందర్భంగా నన్ను, నా కుటుంబ సభ్యులను ప్రేమతో సన్మానించడం చాలా సంతోషమని మనమందరం కుల మతాలకతీతంగా ప్రేమానురాగాలతో జీవించాలని కోరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో బిలాల్ మజీద్ కమిటీ సభ్యులు సదర్ ఆరీఫ్,అంకుష్,ఖాజా భాయ్, హాఫిజ్ అబ్దుల్ అజీజ్, మొజాన్ ఎండి పాషా, ఇస్మాయిల్, తాజ్, యూనియన్ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ ఇక్బాల్ అఖిబ్, ఖాదర్ పాల్గొనడం జరిగింది.

## సింగరేణి అధికారులకు ఘనంగా సన్మానం

**మందమర్రి, జూన్ 27, సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిలో విధులు నిర్వహించి ఈ నెల 30న పదవి విరమణ పొందనున్న అధికారులను సింగరేణి ఏరియా జీఎం జి దేవేందర్ ఘనంగా సన్మానించారు. శనివారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్




హాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ క్వాలిటీ జిఎం సుశాంత్ సాహూ, జిఎం కార్పొరేట్ సోలార్ జానకిరామ్ లను వేరు వేరుగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏరియా జిఎం మాట్లాడుతూ ఏరియాలో నిర్వహిస్తున్న అధికారులకు పదవి విరమణ అనివార్యం అని అన్నారు. పదవి విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం విజయ్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఎస్కే గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, ఎస్ఇ ఐఈడి కె కిరణ్ కుమార్, డీజీఎం ఎఫ్%ఢ% ఎ ఆర్వీఎస్ఆర్కె ప్రసాద్, పర్చేస్ అధికారి బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీంపూర్ మండలం లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

### - సవారి బంగ్లా షెడ్ నిర్మాణానికి భూమి పూజ

### - ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ జూన్ 27 సూర్య మేజర్ న్యూస్ :**

భీంపూర్ మండలంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరై ఆయా




మండలాలకు చెందిన 32 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఒక్కొక్కరికి100 1,16చొప్పున 32 03712 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్యాణ లక్ష్మితో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ విధంగా తులం బంగారం కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సవాల్ రా బంగ్లా వద్ద షెడ్డు నిర్మాణానికి భూమి పూజచేసి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

### అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే

## మంత్రి పై విమర్శలు

### - బీఆర్ఎస్ విమర్శలను తీవ్రంగా ఖండించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి

**రామకృష్ణాపూర్, జూన్ 27, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మీద ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు గత అసమర్థ ఎమ్మెల్యే నుంచి ఏం పనులు చేయించుకున్నారో తెలపాలని, వార్డులలో ఏ పని చేయించాలన్న ఎమ్మెల్యే కి విన్నవించడం గాని అడగడం గానీ చేయకుండా అభివృద్ధి పనులు ఎలా జరుగుతాయని ప్రశ్నించారు. ఐదు సంవత్సరాల కాలంలో శంకుస్థాపనలతో పబ్బం గడిపిన బిఆర్ఎస్ నాయకులు, నిధులను విడుదల చేసి పనులు కంప్లీట్ చేయించిన కాంగ్రెస్ ప్రభుత్వము,మంత్రి వివేక్ పైన ఓర్వని గుణంతో పనికిరాని ఆరోపణలు చేయడం తగదని ఈ సందర్భంగా తెలియజేశారు.క్యాతనపల్లిలో గత సంవత్సరన్నర కాలంలో రోడ్లు డ్రైనేజీలు, క్యాతనపల్లి ఆర్ఓబి పనులు చక చక మంత్రి చేయించటం ఏ మాత్రం ఇష్టం లేని బిఆర్ఎస్ నాయకులు ఆయన పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. క్యాతనపల్లి అభివృద్ధిని అడ్డుకోవడానికి చేసే ఏ ప్రయత్నం కూడా ఫలించదని, ఈ సంవత్సరంలో 15 కోట్లతో తెలంగాణ అర్బన్ డెవలప్మెంట్ నిధులతో ప్రజ అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని తెలియచేసారు. ఇవే కాకుండా రామకృష్ణాపూర్ పట్టణానికి 5 ఎకరాలలో డంప్ యార్డ్, స్మశాన వాటిక దానికి అవసరమైన మౌలిక వసతులను కల్పించనున్నామని తెలియజేశారు. గత ప్రభుత్వ బి ఆర్ ఎస్ మాజీ



కౌన్సిలర్లు పనులకు పాతర వేసి శంకుస్థాపనలు చేయించుకొని అధికారం ముగిసిన వెంటనే మేము వార్డులో ఆ పని చేయించాము ఈ పని చేయించామని రోడ్డు ఎక్కి చెప్పుకున్న వార్డులలోని ప్రజలు పట్టించుకోవటం కష్టమని,ఇవన్నీ ఓట్ల కోసం బి ఆర్ఎస్ నాయకులు పడుతున్న పాట్లు అని ప్రజలకు అవగతమవుతుందని ఎద్దేవా చేశారు. ఇకనైనా అవన్నీ మానుకొని క్యాతనపల్లి అభివృద్ధికి అడ్డు తగలకుండా ఉండటం బి ఆర్ ఎస్ నాయకులకు శ్రేయస్కరమని సూచించారు. మున్సిపాలిటీ ప్రజలకు అవసరమైన పనులు, సమస్యల పరిష్కారానికి మంత్రి వివేక్ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ మీడియా సమావేశంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, జిల్లా అధికార ప్రతినిధి వొద్నాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు పలిగిరి కనకరాజు, గోపు రాజం, బొద్దుల ప్రేమ్ సాగర్, ఓప్లేట్ సురేష్, మారేపల్లి రాజయ్య, సంఘ రవి,నాగుల రాజ్ కుమార్, లెక్కల అనిల్,భాస్కర్, రాంసాయి, నగేష్, బాలకృష్ణ, రవి, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.